క్లుప్తంగా

ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

పెద్దముడియం : మండలంలోని పెద్దపసుపుల గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం(ఎంపీసీ), 7, 8, 9 తరగతులలో ఖాళీగ ఉన్న సీట్లకు ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ మౌనిక తెలిపారు. మరిన్ని వివరాలకు 9985697471 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ప్రచార హోర్డింగ్‌లు, పోస్టర్ల తొలగింపు

చెన్నూరు : ఎలక్షన్ కోడ్ ప్రకటించడంతో కలెక్టర్, ప్రధాన ఎన్నికల అధికారి వి.విజయ రామరాజు ఆదేశం ప్రకారం మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల వద్ద ఉన్న ప్రచార హోర్డింగ్, బ్యానర్లను ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, మండల తహసీల్దార్ ప్రకాష్‌బాబు, సీఐ పార్థసారథి ఆదివారం తొలగించారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ ఎం.రవికుమార్‌రెడ్డి

వేంపల్లె : మానవత అధ్యక్షుడు చల్లా బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ ఎం.రవికుమార్‌రెడ్డి కోరారు. ఆదివారం వైఎస్సార్ సర్కిల్ వద్ద ఉన్న బస్‌షెల్టర్ ప్రాంతంలోని చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవి దృష్ట్యా చలివేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రయాణికులు, చోదకులకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కన్వీనర్ చంద్రఓబులరెడ్డి, మానవత వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, చైర్మన్ చక్రపాణిరెడ్డి, సహాయ చైర్మన్ రవిశంకర్‌గౌడ్, డైరెక్టర్ డాక్టర్ రాజారాం, ఎంపీటీసీ భారతీ, కోశాధికారి శ్రావణ్‌కుమార్‌రెడ్డి, గోపి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత ప్రచారం

ఎర్రగుంట్ల : పట్టణంలోని త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రబోధ సేవాసమితి తాడిపత్రి కమిటీ ఆధ్వర్యంలో అదివారం ప్రచారం చేసినట్లు ఆ కమిటీ అధ్యక్షులు బాలయ్య తెలిపారు. ఈ సందర్భంగా త్రిమత ఏకైక గురు త్రైత సిద్ధాంత ఆదికర్త తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహిత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వ్రాసిన ఆధ్యాత్మిక 100 రకాల త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశామన్నారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ ఈశ్వరయ్యకు భగవద్గీత గ్రంథాన్ని అందజేశారు. కార్యక్రమంలో రామానంద, వీరయ్య, గోపాల్, భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్, గిరిధర్, రామకృష్ణారెడ్డి, లక్ష్మీదేవిలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదరిక నిర్మూలన

ఎర్రగుంట్ల : సంక్షేమ పథకాలతోనే పేదరికం నిర్మూలన చెందుతుందని మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. అదివారం మండలంలోని తుమ్మలపల్లె గ్రామంలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకంటే ప్రజలకు ఎక్కువ మేలు చేకూర్చి రాష్ట్రాన్ని వైఎస్ జగన్ అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, గ్రామ సర్పంచ్ నాగరాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామ్‌లక్ష్మణ్‌రెడ్డి



పులివెందుల రూరల్ : వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామ్‌లక్ష్మణ్‌రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు ఆయనకు వైఎస్సార్‌సీపీ అధిష్టానం ఉత్తర్వులు జారి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దరంగాపురం గ్రామానికి చెందిన రామ్‌లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకంతో ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి, వైఎస్సార్ సీపీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాల తెలుపుతున్నామన్నారు.

రంజాన్ కానుక పంపిణీ



రేషన్ అందిస్తున్న దృశ్యం

ముద్దనూరు : స్థానిక సాయినగర్ కాలనీ మహమ్మదీయ మసీదులో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుక పంపిణీ చేశారు. ఆదివారం కడప నగరానికి చెందిన ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ 60 పేద ముస్లిం కుటుంబాలకు రేషన్ కిట్‌ను అందించినట్లు మజీద్ కమిటీ తెలిపింది.

అభివృద్ధికి తోడుగా నిలవండి



వీరపునాయునిపల్లె : ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



దొమ్మరనంద్యాలలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

వీరపునాయునిపల్లె : త్వరలో జరగబోవు ఎన్నికల్లో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెలుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తోడుగా నిలవాలని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని గోనుమాకులపల్లె గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడకుండా ఉండాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ సురేంద్రకుమార్ యాదవ్, ఎంపీటీసీ గంగాధర, మాజీ ఎంపీపీ గోవిందురెడ్డి, మాజీ సర్పంచు పుల్లారెడ్డి, మండల పరిశీలకుడు రాజుపాలెం జగన్‌మోహన్‌రెడ్డి, స్థానిక నాయకులు సతీష్‌రెడ్డి, సుధాకర్, శ్రీకాంత్, బాల మునెయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

దొమ్మరనంద్యాలలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల ప్రచారం

జమ్మలమడుగు : మైలవరం మండలం దొమ్మరనంద్యాల గ్రామం నుంచి ఆదివారం ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి పాల్గొని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత ఎన్నికల్లో సుధీర్‌రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి 51,641 ఓట్ల మెజార్టీతో రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచారన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించారన్నారు. రెండవ సారి పోటీచేస్తున్న సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని ప్రజలను కోరారు. దీంతో సంక్షేమ పథకాలు మరోసారి ప్రజలకు అందుతాయన్నారు.

నేటి నుంచి పది పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం

కమలాపురం : పట్టణంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో సోమవారం నుంచి 668 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. గురుకుల పాఠశాలలో 240 మంది, జడ్పీ బాలికల పాఠశాలలో 269 మంది, జడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో 159 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఎంఈఓ బేబి తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 నిమిషాల వరకు పరీక్ష నిర్వహిస్తామని అయితే 9 గంటలకే ఓఎంఆర్ షీట్ ఇస్తామని, విద్యార్థులంతా 9 గంటల లోపే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఎంఈఓ తెలిపారు. విద్యార్థులందరికి బల్లలు ఏర్పాటు చేశామని, అలాగే నీరు, కరెంట్, ఫ్యాన్ తదితర సౌకర్యాలన్నీ పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలో సోమవారం నుంచి జరిగే పది పరీక్షలకు రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గంగాయపల్లెలోని ఏపీ మోడల్ స్కూల్లో 240 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నారు. ఇందులో 221 మంది ఇంగ్లీషు మీడియంలో, 19 మంది తెలుగు మీడియంలో రాయనున్నారు. వల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 117 మంది విద్యార్థులు ఇంగ్లీషు మీడియంలో పరీక్షలను రాయనున్నారు. మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన 94 మంది, గంగాయపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 65 మంది, వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 52 మంది, పెద్దపుత్త జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 14 మంది, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి చెందిన 32 మంది, వేదాస్ పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్థులు ఈ రెండు పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాయనున్నారు. ఇందులో 338 మంది విద్యార్థులు ఇంగ్లీషు మీడియంలోనూ, 19 మంది విద్యార్థులు తెలుగు మీడియంలో పరీక్షలు రాయనున్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : స్థానిక పదవ తరగతి పరీక్షా కేంద్రాలను అదివారం ఎంఈఓ శివప్రసాద్ పరిశీలించారు. మండలంలో ఐదు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో రెగ్యులర్ విద్యార్థులు 818 మంది, ప్రైవేటు విద్యార్థులు 243 మంది మొత్తం 1061 మంది పరీక్షలు రాస్తున్నారన్నారు. విద్యార్థు లు అరగంట ముందే చేరుకోవాలన్నారు. జేడ్పీ బాయ్స్ పాఠశాలలో 224 మంది, జేడ్పీ బాలికల పాఠశాలలో 208 మంది, రాణీవనం జేడ్పీ పాఠశాలలో 191 మంది, చిలంకూరు జేడ్పీ పాఠశాలలో 262 మంది, సెయింట్ థామస్ పాఠశాలలో 176 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారన్నారు.

కొండాపురంలో.

కొండాపురం : మండలంలో మూడు సెంటర్లను ఎర్పాటు చేశామని, కొండాపురంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, శివసాయి హైస్కూల్ పాఠశాలల్లో మొత్తం 485 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమ ప్రదాతను ఆశీర్వదించండి



ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి

చెన్నూరు : కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని సీకే దిన్నె జడ్పీటీసీ పోచంరెడ్డి నరేన్ రామాంజులురెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని ముండ్లపల్లె, రాచినాయపల్లె గ్రామపంచాయతీలో తన తండ్రి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఏదైతే ప్రజలకు హామీ ఇచ్చారో అవన్నీ కూడా నెరవేర్చడం జరిగిందన్నారు. అవ్వ తాతలు, అక్కా చెల్లెమ్మలు, అన్నదమ్ములు, అంద రూ ఆలోచించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ మాసీమబాబు, సర్పంచ్‌లు అల్లాడు పాండు రంగారెడ్డి, సొంట్టం నారాయణరెడ్డి, తుంగచంద్రశేఖర్‌యాదవ్, రమణారెడ్డి, హరి, మాజీ సర్పంచ్ లావణ్య, శివారెడ్డి, బాబురెడ్డి, శివారెడ్డి, జిలానీ బాషా, జనార్దన్‌రెడ్డి, కిషోర్, రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని పార్టీలు ఏకమైనా.. సింహం సింగిల్‌గానే వస్తుంది



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పులివెందుల టౌన్ : చంద్రబాబు డైరెక్షన్‌లో షర్మిల, సునీత కుటిల యత్నాలు చేస్తున్నారు అని..అన్ని పార్టీలు ఏకమై వచ్చిన రాష్ట్ర ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే కావాలని కోరుకుంటున్నారని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లె కిషోర్, కౌన్సిలర్ కోడి రమణలు అన్నారు. ఆదివారం వారు పులివెందులలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ, బీజేపీ, జనసేన ఇంకా ఎన్ని పార్టీలు కలసి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భయపడే ప్రసక్తే లేదన్నారు. ఆయన వైపు రాష్ట్ర ప్రజలు ఉన్నారని..ఆయన ప్రవేశపెట్టిన పథకాలే ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కొంతమంది టీడీపీ నాయకులు అవగాహన లేకుండా జరిగిన అభివృద్ధి పనులను చూడకుండా మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల ప్రాంతానికి కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులకు ఖర్చుచేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. పులివెందులలో జరిగిన అభివృద్ధి పనులను వారు ఒక్కసారి పర్యవేక్షించితే అభివృద్ధి అంటే ఏమిటో అర్థం అవుతుందన్నారు. గతంలో మీరు ఇచ్చిన హామీలే నెరవేర్చలేకపోయిన ఘనత మీకే దక్కిందన్నారు. ఇప్పుడు ఏముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. సింహం సింగిల్‌గా వస్తుందంటే ఆందుకు నిదర్శనం టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలసి రావడం ఇదే నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు, చేసిన అభివృద్ధి మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామా అని ఎదురుచూస్తున్నారన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు.

వైఎస్సార్ సీపీని గెలిపించుకుందాం



పులివెందులలో ప్రచారం చేస్తున్న ఆర్యవైశ్యులు

పులివెందుల టౌన్ : వైఎస్సార్ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించుకుని మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామని ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షుడు కొత్త రవికుమార్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని మెయిన్ బజార్, అమ్మవారిశాల వీధి, పార్నపల్లెరోడ్డు, ఆర్టీసీ సర్కిల్ తదితర ప్రాంతాల్లో వారు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యసంఘ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కడప ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, పులివెందుల ఎమ్మెల్యేగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించుకుందామన్నారు. అలాగే 21వ తేదీన భాకరపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో నిర్వహించే ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశానికి ఆర్యవైశ్యులంతా తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. వైఎస్ కుటుంబ సభ్యులచే సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ జిల్లా సెక్రటరీ మిట్టా హరి, ట్రెజరర్ కాంబోజి గంగాధర్, ఆర్యవైశ్య సంఘ నాయకులు సత్యం, మహేష్, జనార్ధన్, ఎర్రంశెట్టి, మళ్లీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మీ బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించండి

కొండాపురం : జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మీ బిడ్డ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ ప్రజలను కోరారు. ఆదివారం మండలంలోని చామలూరు పునరావాస కేంద్రంలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో పేదల కోసం పార్టీలకు అతీతంగా అర్హతే ప్రమాణికంగా సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందించాడన్నారు. టీడీపీ నాయకులు చెప్పే మోసపూరిత హామీలు ఎవరు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింత రాజారెడ్డి, రాష్ట్ర కనీస వేతనాల సలహా చైర్మన్ ఒంటెద్దు రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు రాఘువేంద్రరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దు



అద్దాలమర్రిలో ప్రజలతో మాట్లాడుతున్న వైఎస్ కొండారెడ్డి

చక్రాయపేట : పదవీ వ్యామోహంతో మాయమాటలు చెప్పి మోసం చేయడానికి వస్తున్న చంద్రబాబును నమ్మి మోసపోవద్దని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. ఆది వారం ఆయన మండలంలోని అద్దాలమర్రి, కుమార్లకాల్వ పంచాయతీలోని గొల్లపల్లె దళితవాడల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతిగడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలతో ఎంతమేర లబ్ధి చేకూరిందో తెలిపారు. ఎంత మేర ఆకుటుం భానికి లబ్ధి చేకూరిందో వివరించారు. అలాగే ప్రజల సమస్యలను పరిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సురేఖ, మల్లికార్జునరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సుధాకరరెడ్డి, నాగమునిరెడ్డి, చంద్రఓబుళరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శేషారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్ కుసుమకుమారి మృతి బాధాకరం



కుసుమకుమారి (ఫైల్)

కడప కోటిరెడ్డి సర్కిల్ : ఏపీఎస్సార్టీసీ కడప డిపో కండక్టర్ కుసుమకుమారి గుండెపోటుతో మృతి అత్యంత బాధాకరమని ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ సెక్రటరి ఏఆర్.మూర్తి, కడప డిపో అధ్యక్ష, కార్యదర్శులు రాము, బాలవెంకటేశ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుసుమకుమారి తన 25 ఏళ్ల సర్వీసులో ఒక్క తప్పు కూడా చేయలేదన్నారు. తప్పు చేసిందని ఆమెపై ఇపుడు అభియోగం మోపారన్నారు. ఈ నెల 5న 87 మంది ప్రయాణికులతో వెళ్తున్న రాజంపేట-కడప లాస్ట్ సింగిల్ సర్వీసులో రూ. 20 తీసుకుని టిక్కెట్ ఇవ్వలేదని తనిఖీ అధికారులు కేసు నమోదు చేశారన్నారు. ఈ విషయంగా మానసికంగా కృంగిపోయిన కుసుమకుమారికి గుండెపోటు రావడంతో శనివారం మృతి చెందడం జరిగిందన్నారు. బాధితురాలి కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా చూడాలని వారు ఆర్టీసీ అధికారులను కోరారు.

వారాల జాతరకు పోటెత్తిన భక్తజనం



చింతకొమ్మదిన్నెలో విశేష అలంకారంలో అమ్మవారు



సీకేదిన్నెలో నిర్వహిస్తున్న బండలాగుడు పోటీలు



లింగాల : రథాన్ని లాగుతున్న భక్తులు

చింతకొమ్మదిన్నె : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కొత్తపేట గంగమ్మతల్లి జాతరలో భాగంగా మొదటి వారం అమ్మవారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామునే అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలతో పాటు, వివిధ రకాల పూలతో అమ్మవారిని అలంకరించారు. అలయ చైర్మన్ పీబీ విశ్వనాథరెడ్డి, కార్యనిర్వహణాధికారి పి.సురేష్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను నిర్వహించారు. అమ్మవారికి కోర్కెలు తీరిన భక్తులు ముడుపులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సీఐ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కోలాట నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. దాతలు భక్తుల కోసం మజ్జిగ ప్యాకెట్లు, చల్లటి నీళ్లు, పానకం వడపప్పులను పంచిపెట్టారు.

ఘనంగా నరసింహస్వామి తిరునాల..

స్థానిక ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని స్పిన్నింగ్ మిల్ వద్ద ఉన్న శ్రీ చిన్నపల్లి యోగి నరసింహస్వామి ఆరాధన మహోత్సవాన్ని ఆదివారం ఆలయ ధర్మకర్త మునిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కరస్పాండెంట్ కందుల ఓబుల రెడ్డి అలియాస్ నాని రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. మొదటి బహుమతి రూ.70 వేలు, రెండవ బహుమతి రూ. 50వేలు, మూడో బహుమతి రూ.30 వేలు, నాలుగో బహుమతి రూ.20వేలు, ఐదవ బహుమతి రూ.15వేలు, ఆరవ బహుమతి రూ.10 వేలు గెలుపొందిన ఎడ్ల యజమానులకు అందించారు.

ఘనంగా గంగమ్మ తిరునాల

లింగాల : మండలంలోని పెద్ద కుదాల, చిన్న కూదాల గ్రామాలలో వెలసిన గంగమ్మ దేవత ఆలయాల్లో ఆదివారం గంగమ్మ తిరునాల ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్లు అమ్మవారికి పట్టు వస్త్రాలు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరునాల కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పెదకూడాల గ్రామంలో సాయంత్రం గంగమ్మ దేవత ఉత్సవ విగ్రహానికి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి స్వగృహంలో నిర్వహించిన విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్ణ రమేష్‌కుమార్‌రెడ్డి, బాబురెడ్డి, వైఎస్సార్ సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్లు సారథి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీఎస్ఆర్ఐ చంద్రహాసరెడ్డి, పెదకూడాల సర్పంచ్ శ్రీదేవి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నాగేంద్ర నాథ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు

పులివెందుల రూరల్ : మండలంలోని అచ్చివెల్లి గ్రామ సమీపంలో ఉన్న అచ్చివెల్లి గంగమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించు కోవడానికి కడప, అనంతపురం, కర్నూల్ జిల్లాలోని పలు గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.